బస్సు రూట్ల సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం రూరల్ ప్రాంతం లో ఉన్నటువంటి గ్రామాలకు బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థులతో డిపో ముందు ధర్నా చేశారు. డిపో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో తాటికొండ గాజులపేట మచన్ పల్లీ ,రామచంద్రపురం, కేశవాపూర్, వేపూర్ , పెరికివీడు. చాలా గ్రామాలకు బస్సులు వెళ్ళేవి. కానీ కరోనా కాలం తర్వాత ఈ గ్రామాలకు బస్సులు సరిగా వెళ్లడం లేదన్నారు. కళాశాలకు సరిగ్గా రాకపోతే హాజరు శాంతం సరిగ్గా లేదని విద్యార్థులను కళాశాల యజమాని ఇబ్బంది పెడుతున్నారని గుర్తుచేశారు.తక్షణమే ఈ రుట్లల్లో బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్,నాయకులు ఈశ్వం, నందు, రాము, బాలకృష్ణ, శ్రీనాథ్ ,నరహరి, పవన్,చందన,విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సుకు ఢీకొని వ్యక్తి మృతి

హన్వాడ : మండల పరిధిలోని మల్లేమణి కాలనీ సమీపంలో బస్సుకు బైక్ ఢీకొని ఓ వ్యక్తి మరణించగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్సై రవి నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మహ్మదాబాద్ మండలం వెంకట్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ 20 సంవత్సరాలు ఆంజనేయులు 25 సంవత్సరాలు శివ స్వామి పూజ సామాగ్రి కోసం మహబూబ్‌నగర్ పట్టణం వెళ్లి తీసుకొని తిరుగు ప్రయాణంలో పరిగి డిపోకు చెందిన బస్సును క్రాస్ చేసేందుకు ప్రయత్నించగా పసుపు ఎదురుగా వాహనం రావడంతో బస్సు డ్రైవరు సడన్ బ్రేక్ వేశారు వేగంగా బైక్ పై వస్తున్న శ్రీకాంత్ ఆంజనేయులు వెనుక నుండి బస్సుకు తగిలారు. దీంతో శ్రీకాంత్ అక్కడికక్కడే మరణించాడు. గాయపడిన ఆంజనేయులును మహబూబ్‌నగర్ ప్రభుత్వస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

సమాజాన్ని మెలుకోల్పేవి పత్రికలు

- దశాబ్దాలు గడిచిన పత్రికల స్థానం పత్రికలదే
- డిజిటల్ యుగంలో కూడా ముద్రణకి విలువ
- నిత్యం ప్రజలను జాగతి చేసేవి పత్రికలు
- 29న వార్త పత్రిక దినోత్సవం



సన్‌డే స్పెషల్

రాజకీయాలు....వ్యాపారం...క్రీడలు...కలలు..అభిప్రాయ కాలములు... వాతావరణ సూచికలు..స్థానిక సేవలు ...సమీక్షలు..సంస్మరణలు.. జననం, మరణ విషయాలు ...సంపాదకీయం.. సలహాలు.. సూచనలు పలు అంశాలు ప్రజలకు నిత్యం చేరవేసేవి పత్రికలు. దశాబ్దాలు గడిచిన పత్రికల ఉన్న స్థానం నేటికీ చెక్కు చెదరలేదు.ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉంటూ సమాజాన్ని మేలుకొలిపేవి వార్తాపత్రికలు. జనవరి 29న వార్తాపత్రిక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కాగితంపై ముద్రించబడి పత్రికలు చేతిలో పట్టుకొని ఎక్కడబడితే అక్కడ చదువుకునే అవకాశముంటుంది. పేపర్లపై ముద్రించే సమాచారం పుస్తకాలు రూపంలో కూడా మనుషుల యొక్క మేధోసంపతి పెరగడానికి ఉపయోగపడుతుంది.నేటికీ గ్రంథాలయాలకు ఆదరణ తగ్గకపోవడానికి కారణం పేపర్ ముద్రణపై వచ్చే సమాచారం. పత్రికా ప్రస్తావన..... 1780 లో మొదటి భారతీయ వార్తాపత్రిక పుట్టింది.అక్కీస్ బెంగాల్ గెజిట్ ద్వారా బ్రిటిష్ ప్రభుత్వ విధానాలతో భారతీయులు నష్ట పోతున్న అంశాలను కలకత్తా కేంద్రంగా వార్తలను ముద్రించి ప్రజలకు చేరవేయడం భారతదేశంలో అక్షరాస్య శాతం తక్కువగా ఉన్న రోజుల్లో ఇంగ్లీష్ చదవని వాళ్ళు లేకపోయినా పత్రికకు ఆదరణ తగ్గలేదు. పత్రికలో వస్తున్న ప్రమాదాన్ని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించింది. స్వతంత్ర భావాల ప్రచారమే లక్ష్యంగా వార్తాపత్రికలు రహస్యంగా పనిచేశాయి. నాటి నుండి నేటి వరకు పత్రికలు వారి భావ జాలాలు వివిధ రూపాల్లో వివిధ రకాల పేరుతో మార్కెట్లోకి వచ్చాయి. అనేకసార్లు ఆర్థిక మాంధ్యాలు పత్రికలపై పడిన నిలదొక్కొని ప్రజలకు సమాచారాన్ని చేరవేస్తూ వస్తున్నాయి. కరోనా సమయంలో కూడా పేపరును ముట్టుకోవడానికి భయపడిన ప్రజలకు సమాచారాన్ని అందించడంలో వెనుకడుగు వెయ్యలేదు. ప్రింట్ మీడియా పలు చర్చలకు కేంద్రంగా మారింది. సాంకేతిక విప్లవంతో వార్తలు అందించే తీరు మారింది. రేడియోలు పోయి టెలివిజన్లు వచ్చి కళ్ళ ముందు కనిపించే దశ్య కావ్యాలు ప్రజలకు అందిస్తూ వచ్చాయి. వార్త ఛానల్ పుట్టగొడుగుల పుట్టుకొచ్చి క్షణక్షణం ప్రజలకు సమాచారాన్ని అందిస్తున్న రోజులివి. వార్తాపత్రికలు పూర్తిగా మటుమాయం కాక ముందే ప్రజాస్వామ్యవాదులు రాజకీయవేతలు నిజమైన మేధావులు మేల్కొని వార్తాపత్రికలకు అండగా నిలవాలని ప్రజలు కోరుతున్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు ప్రజలకు నష్టం చేసే నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ వస్తున్నాయి. జనవరి 29 న భారతీయ వార్తాపత్రిక దినోత్సవం ఒక లక్ష్యాన్ని ప్రజల ముందు ఉంచుతుంది. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తున్న వార్తా పత్రికలను నిత్యం చదవడం కొనడం ప్రజలు తెలుసుకోవాలి. .

మూడో విప్లవం డిజిటల్ రివల్యూషన్

డిజిటల్ యుగం : మూడో విప్లవం డిజిటల్ రివల్యూషన్ ఫలితంగా పేస్‌బుక్,వాట్సప్, తదితర సామాజిక మాధ్యమాలు వ్యాప్తిలోకి వచ్చాయి. నూటికి 90 శాతం మంది చేతుల్లో నేడు స్మార్ట్ ఫోన్లు కనిపిస్తుంటాయి. ఎవరికి వారు జర్నలిస్టులుగా భావించుకొని వాళ్ల వాళ్ల పరిధిలో జరిగే విషయాలను క్షణాలలో వార్తలను ఆ సామాజిక మాధ్యమాలలో విస్తతం చేస్తున్న రోజులు ఇవి. దీనికి తోడు కరోనా వ్యాప్తి మన దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా వార్త పత్రికలపై తీవ్ర ప్రభావం చూపాయి. నేటికీ మన రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా గుర్తించి పత్రికలు అదే విలువలు కాపాడుకుంటూ వస్తున్నాయి. ఎన్ని ఎలక్ట్రానిక్ ఛానల్, సామాజిక మాధ్యమాలు ముందుకు వచ్చిన ముద్రణ ద్వారా వచ్చే పత్రికలు సాక్షాలుగా నిలబడి నిజాన్ని నిలబెడుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రింట్ మీడియా అనేక సవాలను ఎదుర్కొంటుంది.

'మన్యంకొండ జాతర సిబ్బందిని కేటాయించాలి '

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విధులు నిర్వహించే అధికారులు ,సిబ్బందికి తక్షణమే కేటాయించి, ఉత్తర్వులు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. శనివారం అయన మన్యం కొండ అలివేలుమంగ దేవాలయం లో మన్యం కొండ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా అధికారులు ,మండల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ,ఆయా శాఖల ద్వారా బ్రహ్మోత్సవాల విధులకు నియమించే ఉద్యోగులకు సంబంధించిన ఫోన్ నెంబర్లతో సహా ఉత్తర్వులను తక్షణమే జారీ చేయాలని చెప్పారు. ప్రతి డిపార్మెంట్ నుండి ఒకరిని కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించే విధంగా ఆదేశించాలన్నారు. ఫిబ్రవరి 5, 6 ,7 తేదీలతో పాటు, 11 ,18 తేదీలలో ముఖ్యమైన రోజులు ఉన్నందున తగినంత బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరగా అడిషనల్ ఎస్పీ రాములు మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బ్రహ్మోత్సవాల సందర్భంగా 471 మంది పోలీసులను బందోబస్తు విధులు నియమించినట్లు తెలిపారు.ఆలయ పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్ కుమార్, అడిషనల్ ఎస్పిరాములు, ఆర్డీఓ అనిల్ కుమార్, డీఎస్పీ మహేష్,సిఐ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ,డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణ, డీపీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి రూరల్ తహసీల్దార్ పాండు తదితరులు ఉన్నారు.

' పైరవి బదిలీలను ఆపాలి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



పైరవీ బదిలీలు ఆపాలని, జీరో సర్వీస్ బదిలీలకు అనుమతించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. శనివారం రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్‌లోని డైట్ కేంద్రంలో నిరసన చేశారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు ఎస్.వెంకటేష్, కె.రవికుమార్, ఆదిత్య, ఎస్.వెంకటేశ్వర్లు, మహమూద్,నవీన్ లు మాట్లాడుతూ పారదర్శకంగా బదిలీలు చేసుకోవాలని సంఘాల పంచాయతీ తో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని ఒక ప్రక్క నీతులు చెబుతూ అధికారులు, ప్రభుత్వమే పారదర్శకతకు పాతరేసి అక్రమంగా బదిలీలకు తెరతీస్తే మౌనంగా ఎలా ఉండాలని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సీఎంఓ ఆఫీస్ నుండి వచ్చిన అక్రమ బదిలీల ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పైరవీ బదిలీలు ఆపాలి లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్యాయానికి గురైన ఉపాధ్యాయులందరిని సంఘటిత పరిచి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీశైలం, అజయ్, భాస్కర్, నాగరాజు, శంకర్, నరేష్, ప్రమీలమ్మశేఖర్, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

గంధం ఉత్సవాలలో పాల్గొన్న సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్



కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల వల్లగుట్ట వద్ద ఉన్న సుల్తాన్ అలీ షావలి గందోత్సవం జాతరలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం సాయంత్రం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్గా వద్ద ప్రతి ఏటా కుల మతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించడం సంతోషకర మని ఆయన అన్నారు. దర్గా అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్ బాబా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజాముద్దీన్, ఆదిరాల యాదయ్య, ప్రసాద్, పాండు, శ్రీనివాసులు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటిస్తే ఫలితం వస్తుంది : ఎస్పీ



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మనం చేసే ప్రతి పనిలో సమయపాలన పాటిస్తే ఫలితం తప్పక వస్తుందని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీసు సమావేశ హాల్ నందు డీఎస్పీ, ఎస్సైలు సీఐలు క్రైమ్ బ్రాంచ్ సిబ్బందితో సమావేశమై మాట్లాడుతూ క్రైమ్ రికార్డ్స్ ని ఎప్పటికప్పుడు ప్రతిరోజు రికార్డ్ చేసి ఉంచాలన్నారు. కోర్టు నందు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల కేసుల యొక్క ప్రస్తుత స్టేజ్ తెలుసుకొని సంబంధిత వాళ్లతో తరువాత చేయవలసిన ప్రక్రియను తెలియజేయాలన్నారు. జైలు నుండి రిలీజ్ అయిన ఖైదీలపై నిఘా ఉంచమని సంబంధిత అధికారులకు తెలియజేయాలి.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, ప్రమాద సూచికలను పెట్టాలన్నారు. వచ్చేది జాతరల సీజన్ కావున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు మరియు టికెట్స్ నియమించాలన్నారు. జాతర నందు క్రౌడ్ ఎక్కువ ఉంటుంది కాబట్టి జేబుదొంగల ఫోటోలను అతికించాలన్నారు. పెట్రోలింగు బ్లూ కోల్ట్ వాహనాలని నిరంతరం తిరిగేలా చూడమన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ, వెంకటరమణారెడ్డి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం





గండీడ్ : మండల పరిధిలోని పగిడ్యాల్ గ్రామంలో కర్రె గోవిందు శనివారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి తన అనుచరుల ద్వారా అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాడీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి తన అనుచరుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ అన్నసారం కృష్టారెడ్డి,బోరు కృష్ణయ్య,నారాయణ రెడ్డి, మహమ్మదాబాద్ నర్సింలు, చెర్లకోలరాంరెడ్డి,మహమ్మదాబాద్ శంకరయ్య,మహేందర్,జగ్గంపల్లి కృష్ణయ్య, కొండాపూర్ చెన్నప్ప,దుబాయ్ హనుమప్ప, రాములు, బచ్చప్ప,కిష్టయ్య, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోనీ రాజాపూర్ గ్రామపంచాయతీకి చెందిన కర్ణకోట హంస బాయి (50), గుండు సుగుణమ్మ(65) అనారోగ్యంతో మరణించారు.మృతుల యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. హంస బాయి,సుగుణమ్మ అంత్యక్రియల కోసం ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరహరి, రాజపూర్ మండల కో ఆప్షన్ మేంబర్ అల్తాఫ్, రాజాపూర్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి, దేవేందర్, కటికే కిషన్, పల్లె నాగరాజు, మల్లేష్, తదితరులు ఉన్నారు.

'విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి '

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



వచ్చే బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటా యించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి రాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ శంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.రాజు మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యకు 10శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 30శాతం నిధులు ఇవ్వాలన్నారు. కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగం పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, కేంద్ర బడ్జెట్లో గత రెండు సంవత్సరాల నుంచి విద్యకు మూడు శాతం మించి నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. లక్ష్మణ్ జిల్లా నాయకులు కృష్ణ, శేఖర్, శ్రీను ,దినకర్ ,రజిని ,జీవన్ పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లో వేగంగా అభివృద్ధి : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ పట్టణం గతంలో అనేక సమస్యలకు నిలయంగా ఉండేదని ప్రస్తుతం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నదర్పల్లి, లక్ష్మణ్ నాయక్, నీలి నాయక్ తండాలలో రూ. 81.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాల పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... గతంలో గ్రామాలన్నీ దుర్గంధంతో, ఎలాంటి సౌకర్యాలు లేక, గ్రామీణ ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో సైతం సీసీ రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సౌకర్యం, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు వంటి ఎన్నో ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పెన్షన్లు, ఇతర పథకాలతో ప్రజలు సైతం సంతోషంగా ఉన్నారని అన్నారు. త్వరలోనే మహబూబ్ నగర్ మున్సిపాలిటీ లోని వార్డులతో పాటు, అన్ని విలీన గ్రామాలలో పర్యటించి సమస్యలను గుర్తించి మిగిలిపోయిన సమస్యలన్నింటిని తీరుస్తానని మంత్రి తెలిపారు. 18 ఏళ్లు నిండిన వారందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, కంటి అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే.సీ. నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీర్ సుబ్రమణ్యం, కౌన్సిలర్ లతాశ్రీ లక్ష్మణ్ నాయక్ ఉన్నారు.

వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మూసాపేట మండలం నిజాలాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ (ఎంపీడబ్ల్యూ)వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. శనివారం ఆయన స్వగ్రామంలో అంతిమయాత్రలో పాల్గొని ప్రసంగించారు.47 సంగత 13 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ వర్కర్‌గా పనిచేశారని తెలిపారు.షుగర్, బీపీ తో గడ్డకట్టి ఇన్ఫెక్షన్కు గురై శనివారము ఉదయం నాలుగు గంటలకు జిల్లా జనరల్ హాస్పిటల్ లో మరణించారని వారు తెలిపారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.శనివారం నిజాలాపూర్ లో నిర్వహించిన ఆయన అంత్యక్రియలకు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి ,వెంకటేష్ గౌడ్ హాజరైయ్యారు. గ్రామపంచాయతీ నిధులనుండి అంత్యక్రియల ఖర్చులకు ఆయన కుటుంబానికి లక్ష రూపాయల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అంత్యక్రియలో మైబు ,నాగన్న ,నరసింహ, శ్రీనివాసులు ,బాల నరసింహులు ,ఖాదర్, నాగమణి హనుమంతు కాజా భాయ్ బాలరాజు నాగరాజు వెంకటయ్య చంద్రకళ స్వరూప తదితరులు పాల్గొన్నారు

'పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లీవ్వాలి '



నవ తెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 250 డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఐదు సంవత్సరాలుగా వస్తున్న ఇప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిర్లక్ష్యంగా ఉన్నారని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు ఇవ్వాలని గతంలో అనేకసార్లు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్,ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత అద్భుతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, చింత ఆంజనేయులు, బాలస్వామి, జగన్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి పాదయాత్ర ప్రారంభం : నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నీళ్ల నిధులు నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 8 ఏళ్లు దాటిన ఇప్పటికీ నీళ్ల కేటాయింపులు సాధించుకోలేని అసమర్థపాలనలో మనం ఉన్నామని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన సొంత నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. పాలకుల కనులు తెరిపించడానికి ఈనెల 30 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పోరాటంతో పాటు మీడియాలో వచ్చిన కథనాల వల్లే మార్కండేయ లిఫ్టు పనులు వేగం పెరిగాయని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప జిల్లాలో ఎక్కడ డబుల్ బెడ్రూములు నిర్మించిన పాపాన పోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ పెద్ద ముద్దునూరు గన్యాగల వనపట్లలో కొన్ని ఇండ్లు నిర్మించి మామ అనిపించారని ఆయన విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన వెంటనే సమగ్ర సర్వే చేయించి లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో లెక్కలు తేల్చిన విషయం ఆయన గుర్తు చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావుకు జిల్లా నీటి వాడకం తెలియదా అని ప్రశ్నించారు. చట్ట పరిధిలో ఉన్న నీళ్లను తీసుకురాలేని అసమర్థ పాలనలో మనము ఉన్నామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య వైద్యం కోసం నిధులు అత్యంత స్వల్పంగా ఖర్చు చేస్తున్నారని ఆయన అన్నారు. మూత్రశాలలు తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించలేని దయనీయ స్థితిలో తెలంగాణ విద్యార్థులు ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మన్ను ఇసుక భూ కబ్జాల మీద ఉన్న చిత్తశుద్ధి అభివృద్ధిపై లేదని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్,బీజేపీ తోడుదొంగలుగా మారారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు కొంత సమయాన్ని అభివృద్ధి కోసం కేటాయించి బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 30న జరిగే పాదయాత్రకు ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అర్ధం రవి నాయకులు ఐతో లక్ష్మయ్య బాలగౌడు శశిధర్ రెడ్డి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలను పరిష్కరించండి : ఐద్వా



నవతెలంగాణ - వనపర్తి : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహ కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే లక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహ కాలనీలోని సమస్యలపై సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ 9వ వార్డులో సమస్యలు పేరుకుపోయినవి, రోడ్లమీద మురుగు పోవడంతో పలు ఇబ్బందులు బారిన పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ భాషానాయక్ కు గత ఏప్రిల్ నెల 13న వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు గత తేడాది జూన్ 7న వినతి పత్రం అందించిన ఇప్పటి వరకు ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకొచ్చామని గుర్తు చేశారు. కమిషనర్ స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా సహాయ కార్యదర్శి రేణుక, కాలనీ మహిళలు, శోభ, పార్వతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

'బియ్యం పంపిణీ వేగవంతం చేయాలి'

వనపర్తి : ఈ నెల చివరి నాటికి సీఎంఆర్ బియ్యం పంపిణీని వేగవంతం చేసి పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ సూచించారు. శనివారం ఐడీఓసీ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. నాగవరం, రాజనగరంలోని ప్రభుత్వ భూములను,కమిషనర్, ఆర్డీవో పద్మావతి, రిలిక్ అగ్రో ఇండస్ట్రీస్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ డీ.వేణుగోపాల్ పరిశీలించారు. శ్రీరంగాపురం దేవాలయం పరిధిలోని ఎండోమెంట్ భూములను పరిశీలించారు. వనపర్తి మండలం, నాచహల్లి పరిధిలోని రీలిక్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు..

అధిక నిధులు కేటాయించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

నవతెలంగాణ - వనపర్తి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు కేంద్ర, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైల్వే బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరుగుతోందని, రాబోయే బడ్జెట్‌లో నైనా కేంద్రం అధిక నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనుందని, ఈ బడ్జెట్ లో నైనా రైల్వే బ్రిడ్జిలు రైల్వే స్టేషన్ లో ఏర్పాటు రైల్వే లైన్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం పెద్దపీట వేయాలని కోరారు. ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు , రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వాలు గానీ ఇప్పటివరకు రైల్వే జోన్ల ఏర్పాటుపై నిర్లక్ష్యం వహిస్తూనే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో రైల్వే నిర్మాణం తో పాటు ప్రస్తుతం ఉన్న రైల్వే గేట్ల నిర్మాణ ప్రాంతాల్లో అండర్ బ్రిడ్జిలు గాని ఫ్లై ఓవర్లు గాని రైల్వే గేట్లు గాని ఏర్పాటు చేయ లేదని విమర్శించారు. ఉన్న నిర్మాణాలు బ్రిడ్జి లకు కొంతవరకు మాత్రమే.. గతంలో కేటాయింపులు చేసింది తప్ప, పూర్తిస్థాయిలో నిర్మాణాలను చేపట్టడంలో అలసత్వం వహించారని తెలిపారు. వనపర్తి జిల్లాలోని మదనా పురం రైల్వే గేట్ దగ్గర రైల్వే గేటు పడితే ఒక్కోసారి అరగంట వరకు వేచి చూడాల్సి వస్తుందని, అత్యవసర విద్య సహాయం కోసం వచ్చే రోగులు వయోవృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అక్కడ ప్రత్యేకంగా బ్రిడ్జి నిర్మాణం చేపడితే రాకపోకలకు అంతరాయంఉండబోదన్నారు. గద్వాల నుంచి మాచర్ల వరకు చేపట్టాల్సిన రైల్వే లైన్ నిర్మాణంలో వనపర్తి నాగర్కర్నూల్ అచ్చంపేట ప్రాంతాలను కలుపుతూ గుంటూరు మాచర్ల వరకు రైల్వే లైన్ వేయాల్సి ఉందన్నారు. ఈ ప్రతిపాదనను ప్రతి ఎన్నికల సమయంలో పార్టీలు



హామీగా చూపడమే తప్ప గెలిచాక, రైల్వే లైన్ నిర్మాణం కోసం కృషి చేసిన దాఖలాలు లేవన్నారు. జడ్చర్ల నుంచి నంద్యాల వరకు చేపట్టాల్సిన మరో రైల్వే లైన్ నిర్మాణంతో జడ్చర్ల, నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మీదుగా సర్వే చేసేందుకు నిధులు కేటాయించాలని, రైల్వే లైన్ నిర్మాణం కూడా చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని, ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని కూలీలకు 210 దినాలను కల్పించాలని కోరారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం నిరుద్యోగ భృతి కల్పించడంతోపాటు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. దేశంలో విద్య, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించాలని కోరారు. మహిళలకు కల్పిస్తామన్న 33 శాతం రిజర్వేషన్లను ఆమోదించి అమలు చేయాల న్నారు. అలాగే తెలంగాణకు కేంద్రం నుంచి ఇవ్వాల్సిన జీఎస్టీ బకాయిలను అభివృద్ధి నిధులను వెంటనే చెల్లించాలని డిమాం డ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే బడ్జెట్లో విద్య వైద్య ఆరోగ్య రంగాలతో పాటు సాగునీటి రంగానికి ప్రాధాన్యతను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే చిట్టెం



నవతెలంగాణ - అమరచింత

మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరైన మూడు కోట్ల 30 లక్షలతో సీసీరోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ హాజరయ్యారు. ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టీయూ ఎఫ్ ఐ డీసీ) అమరచింత మున్సిపాలిటీ అభివృద్ధికి మూడు కోట్ల 30 లక్షల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. అమరచింత మున్సిపాలిటీకి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ శ్యామ్ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఏ రాజు, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కాజా, ఏ ఈ ధర్మరాజు, కౌన్సిలర్లు, విజయ రాములు, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ వెంకటేష్, సింధు విజయ్, లావణ్య, కో ఆప్షన్ సభ్యులు షాన్ వాజ్ ఖాన్, మండల ఉపాధ్యక్షులు జింక రవి, ప్రచార కార్యదర్శి ఎండి రఫీ పాల్గొన్నారు.

బదిలీల్లో జీరో సర్వీస్ అమలు చేయాలి

- యూఎస్‌పీసీ నాయకుల డిమాండ్



నవతెలంగాణ - వనపర్తి

ఉపాధ్యాయ బదిలీల్లో జీరో సర్వీసులు అమలు చేయాలని యూఎస్‌పీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. యూఎస్‌పీసీ నాయకులు డీఈవో రవీందర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 317 జీవోలో స్పౌజ్ బాధితులకు లాంగ్వేజ్ పండితులకు, ఎస్జీటీలకు బదిలీలో అవకాశం కల్పించాలన్నారు. బదిలీలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డీ. కృష్ణయ్య డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి చిన్న రాములు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే.వెంకటనారాయణ, యుఎస్పిసి నాయకులు బక్కన్న, తిమ్మప్ప, వెంకటేష్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్



నవతెలంగాణ - అమరచింత

నిరుద్యోగ భృతికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ కుతుబ్ అన్నారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగభృతికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన నిరుద్యోగులకు మాత్రం రూ.3116లు మాత్రం ఇప్పటివరకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కాబట్టి ఈబడ్జెట్లో అధిక మొత్తంలో నిరుద్యోగ భృతి నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ప్రతాప్ ,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఫామాయిల్ తోటలను పరిశీలించిన జిల్లా అధికారి



నవతెలంగాణ - ఆత్మకూర్

అమరచింత మండలం పామిరెడ్డిపల్లిలో రైతు లక్ష్మారెడ్డి ఆయిల్ ఫామ్ తోటను జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే సురేష్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించే ఉద్దేశంతో వనపర్తి జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరంలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద పైలెట్ ప్రాజెక్టుగా 225 ఎకరాలలో సాగు చేసినట్లు పేర్కొ న్నారు. ఆయిల్ ఫామ్ తోటల్లో పరాగ సంపర్కానికి అవసరమైన కీటకాలను విడవడానికి అనుకూ లతను పరిశీలించడంలో భాగంగా తోటల సాగును పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రీ యూనికాన్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామ్ మోహన్ రావు, కొత్తకోట ఉద్యాన అధికారి సురేష్ ,ప్రీ ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మళ్లకంప తొలగింపు..

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని రేచింతలలో నుంచి శాఖాపూర్ వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లు, ముళ్ళకంపను తొలగిస్తున్నట్లు ఎంపీటీసీ అలివేలబీసన్న పేర్కొ న్నారు. రోడ్డుకు ఇరువైపుల చెట్లు, ముళ్లకంప పెరిగి ప్రయాణికులు, గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి రేచింతల , శాఖాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపుల ముళ్లకంప, చెట్లను తొలగించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో రేచింతల గ్రామస్తులు ఎమ్మెల్యేకు , ఎంపీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు.



రామాయణం రచించిన మహాకవి వాల్మీకి మహర్షి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

అమరచింత : రామాయణం రచించి ప్రపంచానికి వెలిగెత్తి చాటి చెప్పిన మహాకవి వాల్మీకి మహర్షి అని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కిష్టంపల్లి గ్రామంలో సర్పంచ్ చెన్నమ్మ కురుమన్న వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. సమస్త మానవాళికి శ్రీరాముని చరిత్రను రచించి ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసిన మహాకవి సార్వభౌములు జగత్ స్వరూపులు మానవాళికి ఆదర్శమైన వాల్మీకి మహాముని విగ్రహ ప్రతిష్టాపన చేయడం భాగ్యం నాకు లభించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. బడుగు,బలహీన వర్గాల వారు వాల్మీకిని దేవునితో సమానంగా పూజిస్తారని అన్నారు. ముందు చూపుతో రామా యణం రచించి ప్రపంచానికి చాటిన గొప్ప మహానుభావుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టించి దేవాలయం నిర్మించుకున్నందుకు వాల్మీకి బోయలను అభినందించారు. అనంతరం వనపర్తి జిల్లా జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి



మాట్లాడుతూ వాల్మీకి బోయలు ఎస్టీ తిరుమల జాబితాలో చేర్చేందుకు కృషి జరుగుతుందని దీనికి త్వరలో న్యాయం జరుగుతుందని నేను ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మక్తల్ నియోజకవర్గం మాజీ అధికార ప్రతినిధి కే నాగరాజుగౌడ్ లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచనలు యావత్ ప్రపంచానికి ఆదర్శమని ఆయన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల కోలాటాలు అలరించాయి కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్క్ సరోజ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఏ రాజు, టీఆర్ఎస్వీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు మరేటి నరేష్‌రెడ్డి, అమరచింత ,ఆత్మకూర్ మండలాల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, రవి కుమార్ యాదవ్,వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు బడా వెంకటన్న, కావలి లక్ష్మన్న, బి రాజు, మేకల సుధాకర్, పౌల్ట్రీ ఫార్మ్ ఆంజనేయులు, వడ్ల బ్రహ్మయ్య, మేస్త్రిరి కురుమన్న, ముకుంద పాల్గొన్నారు.

వసతి గృహాల విద్యార్థులకు శిక్షణ పూర్తి

- జిల్లా అధికారి అనిల్‌ప్రకాష్

నవతెలంగాణ - వనపర్తి : విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, సామాజిక గౌరవం పెంచే లక్ష్యంతో ఎవరెస్టు టాస్క్‌లో పాల్గొనేందుకు పర్వతారోహణ శిక్షణను బీసీ విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేసినట్లు బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనిల్ ప్రకాష్ తెలిపారు. శనివారం భువనగిరి ఖిల్లా వేదికగా, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల బీసీ సంక్షేమ శాఖవసతి గృహాల విద్యార్థినులకు నిర్వహి స్తున్న ఎవరెస్టు పర్వాతారోహణ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎవరెస్ట్ టాస్క్ పర్వాతా రోహణ రెండు రోజుల శిక్షణ శనివారం పూర్తయినట్లు వివరించారు. ఈ శిక్షణకు నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల నుంచి 100 మంది బాలికలు, రెండు రోజులపాటు శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వసతి గృహాల విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 2,600 మంది బాల బాలికలకు రెండు బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి,



భువనగిరి రాక్ క్లైంబింగ్ స్కూల్ పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లాపై పర్వతారోహణలో రెండ్రోజుల శిక్షణ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని తెలిపారు.విద్యార్థుల్లో సామర్థ్యంఆధారంగా, శిక్షణలో చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన విద్యార్థులకు భారత సైన్యం పర్యవేక్షణలో మంచు పర్వతాల అధిరోహణపైశిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎవరెస్ట్ టాస్క్‌కు ఎంపికవుతారని బీసీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. బాలురకు ఈ నెల 30,31వ తేదీలలో రెండురోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన బీసీ వసతి గృహాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్, వసతి గృహాల వార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నంబావి : తెలంగాణ రైతు సంఘం చిన్నంబావి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రైతు సంఘం 2023 నూతన క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ కేసీరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి, నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ బాల్‌రెడ్డి, జిల్లా నాయకులు రాజేంద్ర గౌడ్‌లతో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ బాల్‌రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలనురైతులు సద్విని యో గం చేసుకో వాల న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతుసంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వీపనగండ్లలో..

తెలంగాణరైతు సంఘం 2023సంవత్సరం



చిన్నంబావిలో

క్యాలెండర్‌ను మండలకేంద్రంలో బస్టాండ్ ఆవరణలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్యయాదవ్, ఎస్పై రామన్ గౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు పంటలను సాగుచేసి లావా సాటిగా ఉండే విధంగా చూసుకోవా లన్నారు .రైతులసంక్షేమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సిం గిల్ విండో డైరెక్టర్ సూర్య నారాయణ, గ్రామస్తులు వెంకటరెడ్డి, సీహెచ్ వెంకటయ్య , ఈశ్వర్ , ఆశన్న, కృష్ణయ్య , ధర్మారెడ్డి, మిద్దవెంకటయ్య , గోపి పాల్గొన్నారు.



శివాజీ విగ్రహానికి విరాళాలసేకరణ



నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోటలో నిర్మితమవుతున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి మదనాపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదగిరి రూ.30వేల116లు, అలాగే కొమ్ము అనిల్ కుమార్ రూ.25 వేలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అతి పెద్ద శివాజీ విగ్రహాన్ని వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీలో బైపాస్ దగ్గర నిర్మాణం చేపట్టడం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం ప్రారంభం



పెబ్బేరు : మండలంలోని సుగురులో పశువైద్య శిబిరాన్ని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీవీ నరసింహారావు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పశు వైద్యులుగ్రామాలలో ప్రత్యేక శిబిరాల నిర్వహించడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి పంటలకు తొలి ప్రాధాన్యత ఇచ్చిందనిఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. పశువులకు ప్రత్యేక దాణా, మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు, శిక్షణ పొందిన పశు వైద్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - పెబ్బేరు

మండలంలోని బున్యాధిపురం గ్రామ టీఆర్ఎస్ యువనాయకుడు వనం మల్లేష్ యాదవ్ భార్య వనం స్వాతి అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బున్యాధిపురం గ్రామానికి చేరుకొని ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు. మల్లేష్‌యాదవ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. చిన్న వయసులో వనం స్వాతి మృతి చెందడం బాధాకరమని అన్నారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి భరోసాఇచ్చారు. మంత్రి, వివిధ పార్టీల నాయకులు వనంస్వాతి మృతదేహానికి నివాళులర్పించారు.

అవార్డు తొలగింపుపై ఆగ్రహం : సర్పంచ్

పాన్‌గల్ : మండలంలో ఐదు గ్రామాలను నెషనల్ అవార్డుకు ఎంపిక చేసినప్పటికి అందులో తెల్ల రాళ్లపల్లి తండాను తొలగించారని సర్పంచ్ శాంతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తెల్లరాళ్లపల్లి తండాలో ప్రజల సమస్యలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో జిల్లాలో గిరిజన జనాభాలో అతిపెద్ద తండాగా 2011 జనాభా లెక్క ప్రకార రెండు వేల 600 జనాభా కలిగి ఉందని తెలిపారు. గిరిజన తండాలో ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి పనుల్లో ముందుందని వివరించారు. పారిశుద్ధ్యం విషయంలో, నర్సరీ, వైకుంఠధామం, పల్లె ప్రగతి , క్రీడా ప్రాంగణం, మరుగుదొడ్లు, డ్రైనేజ్ అన్ని రంగాల్లో తండా అభివృద్ధిలో ఉందని తెలిపారు. గతంలో పారిశుద్ధ్య కార్మికుడిని జిల్లా అధికారులు సన్మానించినట్లు తెలిపారు. నేషనల్ అవార్డుకు తెల్ల రాళ్లపల్లి తండాతో పాటు ఐదు గ్రామాలు ఎంపిక చేసినప్పటికి తెల్ల రాళ్లపల్లి తండా మాత్రమే అవార్డును తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ లెక్క ప్రకారం ఎంపిక చేశారా లేదా రాజకీయాలకు పలుకుబడి ఉన్నవారికిచేశారా చెప్పాలని అధికారులను కోరారు. లేనిచో ఎస్సీ ఎస్టీ కమిషనర్ ఎంపిక అవార్డ్ చేస్తున్న అధికారుల సంబంధించిన అధికారులపై ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇవ్వకపోతే జిల్లా కలెక్టర్, ఎస్టీ కమిషనర్ ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ హామీని అమలు చేయాలి

వనపర్తి : రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు ముమ్మడి పరమేశ్వర చారి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులకు గతంలో రూ.250 కోట్లు ప్రకటించి, నేటి వరకు అమలు చేయకపోవడం దారుణ మన్నారు.సీఎం కేసీఆర్ ఫిబ్రవరి మూడో తారీకు జరిగే అసెంబ్లీ సమావేశాలలో విశ్వబ్రాహ్మణులకు బడ్జెట్లో రూ.500 కోట్లు కేటాయిం చాలన్నారు.ఉప్పల్లో గతంలో ఇచ్చిన ఐదేకరాలు, ఐదుకోట్లు ప్రభుత్వం ప్రకటించినట్లు తక్షణమే నిధులను విడుదల చేసి నిర్మాణం చేసేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్పెంటర్లు వ్యతిరేకంగా తీసుకువచ్చిన 69 జీవోను రద్దు చేసి 55 జీవోను అమలు చేయాలన్నారు. కార్పెంటర్లపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, స్వర్ణకారులపై దొంగబంగారం పేరుతో పోలీసు వారి వేధింపులు ఆపాలని. లేనిపక్షంలో, విశ్వబ్రాహ్మణులతో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

సొంత నిధులతో బోరు వేయించిన సర్పంచ్

నవతెలంగాణ- తాడూర్



మండలంలోని చెన్నకేశవ ఆలయం ఆవరణంలో తాడూరు సర్పంచ్ యాదమ్మ శ్రీనివాసులు సొంత నిధులతో బోరు వేయించారు. దా దాపు రూ. లక్ష రూపాయల ఖర్చుతో బోరు వేయించడంతో చెన్నకేశవ ఆలయ భక్తులు, గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ చింత సత్తి, కురుమూర్తి, పర్వతాలు, కుర్మయ్య తదితరులు ఉన్నారు.

మొక్కల పెంపకం త్వరగా చేపట్టాలి

- ఎంపీడీవో కరుణశ్రీ



తిమ్మాజిపేట: మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కల పెంపకం త్వరగా చేపట్టాలని ఎంపీడీవో కరుణశ్రీ సూచించారు. మండలంలోని చేగుంటలో మొక్కల పెంపకం కేంద్రంలో మొక్కల పెంపకం తీరును శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి పలుసూచనలు సలహాలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి స్థానిక సర్పంచ్ సహకారంతో ఉపాధిహామీ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రతి గ్రామంలో విధిగా ప్రభుత్వం నిర్దేశించిన మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. అవసరమైన వనరులను సమీకరించుకొని మొక్కలు పెంచాలన్నారు. మొక్కలు పెంచడంతో రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి పంచాయతీకి సంబంధించిన పలు రికార్డులను ఆమె తనిఖీ చేసి పరిశీలించారు. ఆమెతోపాటు స్థానిక నాయకులు కృష్ణారెడ్డి వార్డు సభ్యులు, కార్యదర్శి రవి ఉన్నారు.

అంజన్నను దర్శించుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



నవతెలంగాణ - ఊర్కొండ

మండలంలోని శ్రీ పబ్బతి అభయాంజనేయస్వామి ముగింపు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్‌ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎర్ర శేఖర్‌కు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అంతకుముందు మండలం నుండి మాధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ పాల్గొని ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఈవో శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ సంఘ నాయకులను శాలువాతో సన్మానించి అంజనేయస్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్,అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కో-శాధికారి శివ్వ జగదీశ్వర్, ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి చంద్రశేఖర్, సభ్యులు వీరబొమ్మ సురేష్, పాపిశెట్టి శ్రీనివాస్, పాపిశెట్టి చంద్రమోహన్, మిరియాల రాజయ్య, గుబ్బ కిషన్, ఉప్పు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ - తెలకపల్లి

మండలంలో సమీప గ్రామాల్లో శనివారం రథసప్తమి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పవిత్ర స్నానాలు ఆచరించి సూర్య నమస్కారాలు చేసి సూర్య భగవానునికి పూజలు నిర్వ హించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

పసుపుపచ్చమిర్చితో అధిక లాభాలు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎర్ర మిర్చితో పోలిస్తే పసుపుపచ్చమిర్చిలో అధిక లాభాలు ఉంటాయని రావేఫ్ విద్యార్థులు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని ఆవంచలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ విద్యార్థులు రైతు సురేందర్ రెడ్డి వేసిన మిరపపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఎర్రమిచ్చి కన్నా ఎక్కువ విటమిన్ సి కలిగి ఉంటుందని పసుపు మిరపకాయలు ఎర్ర మిరపకాయల కంటే మృదువుగా ఉంటాయని, రైతులు పసుపు మిర్చి వేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. ఎరుపు మిర్చితో పోలిస్తే పసుపు మిర్చిధర మార్కెట్లో తక్కువగా పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం రావేప్ విద్యార్థులు హారిక, మేరాజ్, శిరీష, శ్రీసంధ్య, భవ్య, పవిత్ర రైతులు ఉన్నారు.

మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పరిశీలన



నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

ప్రజా సమస్యలు ఎమైనా ఉంటే వెంటనే పరిష్కరిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని 16వవార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ప్యాచ్ వర్క్‌లను ఆయన పరిశీలించారు. అదేవిధంగా కాలనీలో ఉన్న సభ్యులతో కలిసి వార్డులో తిరుగుతూ కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రతి బుధవారం పట్టణ ప్రజలకు తమ సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పర్వతాలు, బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే ఖలీల్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి మధు గౌడ్, ప్రేమ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో విద్యకు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని కేంద్ర బడ్జెట్లో విద్యకు 10శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 30 శాతం నిధులు ఇవ్వాలని కొఠారి కమిషన్ సిఫార్సు చేసిన కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యారంగంపై చిన్నచూపు చూస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శి మధు గౌడ్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో గతరెండు సంవత్సరాల నుంచి విద్యకు మూడు శాతం మించి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల విద్యకు నిధులు తగ్గిస్తూ వస్తుందని, 2014-15 బడ్జెట్లో 10.89శాతం నిధులు కేటాయించినటువంటి సీఎం కేసీఆర్ తర్వాత సంవత్సరాల నుంచి విద్యకు ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, స్టీఫెన్, వరుణ్ పాల్గొన్నారు.



పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



కొల్లాపూర్‌లో..



కందనూలులో..

- సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవ తెలంగాణ -కొల్లాపూర్

పేదలందరికీ ఇంటి స్థలాలు ఉన్నా ప్రతి కుటుంబాలకు రూ. 3 లక్షలు ఇవ్వాలని జిల్లా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలో సీపీఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమా వేశం సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎన్నికల ముందుహామీ ఇచ్చిందని, కానీ నేటికీ ఎక్కడ డబుల్‌బెడ్రూం ఇండ్లు కట్టపోగా ప్రజలకు మాయమాటలు చెప్పే రాష్ట్ర ప్రభుత్వం పబ్బం గడుపు తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3 లక్షలు తక్షణమే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ప్రజల్ని సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరా టాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు డి ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి బి శివవర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథం, పెంట్లవెల్లి మండల కార్యదర్శి కురుమయ్య, మండల నాయకులు బి బాలపీరు, ముంతాజ్‌అలీ, మహమూద్, రాజు, రామకృష్ణ, శంకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: పేదలందరికీ ఇంటి స్థలాలు ఉన్నా ప్రతి కుటుంబాలకు రూ. 3 లక్షలు వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యురాలు కందికొండ గీత అన్నారు. శనివారం పట్టణకమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇండ్లు లేని ప్రతి పేదవాడికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. డబల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో స్థలాలు ఇచ్చే జీవో రద్దు చేశారని, దానిని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఇండ్లు లేక పేదవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్. శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల కార్యదర్శి అశోక్, కాశన్న, రామయ్య, సత్యనారాయణ, ఈశ్వరమ్మ, జయలక్ష్మి, తారాసింగ్ పాల్గొన్నారు

డబుల్ బెడ్రూం నిర్మించి ఇవ్వాలి : బీఎస్పీ

నవతెలంగాణ -తాడూర్

ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్రూం నిర్మించి ఇవ్వాలని, ఇంటిస్థలం ఉన్న వారికి రూ. 3 లక్షలు వెంటనే మంజూరు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బొందల లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు ఇండ్లు కట్టిస్తామని చెప్పి కట్టించకపోగా ఇంటిస్థలం ఉన్నవారికి రూ. 3 లక్షలు ఇస్తామని నేటికీ ఎక్కడ అమలు కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. డబుల్ బెడ్రూంలు నిర్మాణం చేపట్టి బెస్మెంట్ వరకే పరిమితమ య్యావ ని అన్నారు. దళితబంధు ప్రకటనచేసి రెండో విడత అమలు చేస్తామ ని చెప్పి నేటికీ అమలు కాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చ కపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో ఉధృత కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలు, మహేష్, పోషన్న, బంగారయ్య, మల్లేష్ పాల్గొన్నారు.



తాడూర్‌లో..

భగీరథ జలాలు నాణ్యత ప్రమాణాలు

- వేసవి లోను సరఫరాకు ప్రత్యేక ప్రణాళికలు
- ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హేమలత

నవ తెలంగాణ- అచ్చంపేట



భగీరథ నీటిని ఒకటికి రెండుసార్లు పరీక్షలు నిర్వహించి, వివిధ దశలలో ఫిల్టర్ చేసి ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని, భగీరథ నీటిని ప్రజలు త్రాగాలని ఆర్‌డబ్ల్యూఎస్ హేమలత సూచించారు. శనివారం నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు.. వచ్చేవేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతరంగా నీటిని సరఫరాట చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో 152 ఓహెచ్‌ర్ ట్యాంకులు, 632 కిలో మీటర్ల పైప్ లైన్ ద్వారా 205 ప్రభుత్వ పాఠశాలలు, 303 అంగన్వాడీ సెంటర్లకు, 6 కేజీవీబీ పాఠశాలలు, అదే విధంగా 16 ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ హాస్టల్లో, 7ట్రైబల్ వెల్ఫేర్‌హాస్టల్, 5బీసీ వెల్ఫే హస్టల్, 6 సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కు భగీరథ నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచులకు ప్రత్యేకంగా సోలార్ పంపు సెట్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. నీటిని శుద్ధిచేసి ఒకటికి రెండుసార్లు పరీక్షించి, నిర్ధారించిన తర్వాతనే ప్రజలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. పట్టణంలో, పల్లెల్లో ప్రజలు ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద నీటిని కొనుక్కొని తాగుతున్నారన్నారు. భగీరథ నీటిపై అపోహలు వదిలి ఆసక్తి పెంచుకొని నీటిని తాగాలని సూచించారు. ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో చెంచు గిరిజన ఏజెన్సీ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు కృషి చేస్తున్నందుకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు డీఈ హేమలతను గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు. కలెక్టర్ ఉదయ్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతాకుమారి, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు చేతుల మీదుగా ప్రసంసా పత్రం అందుకున్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

- భూ కబ్జాలతో చెలరేగిపోతున్న టీఆర్ఎస్ నాయకులు
- ప్రశ్నించే వారిపై దాడి చేయడం అప్రజాస్వామికం
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తాం
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

నవతెలంగాణ - ఊరుకొండ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగల్లా వ్యవహరించడమే కాకుండా ఇచ్చిన హా దర్శనమిస్తాయనిమీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ విమర్శించారు. శనివారం మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు భూకబ్జాలు చేయడంలో చెలరేగి పోతున్నారని.. ప్రశ్నించే వారిపై దౌర్జన్యంగా దాడులు చేస్తూ, ప్రాణాలు తీసే నరరూప రాక్షసులుగా రౌడీయిజం చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. యావత్ భారతదేశంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు దర్శనమిస్తాయని గుర్తుచేశారు. డబల్ బెడ్రూం ఇండ్లు, దళితబంధు, దళితులకు మూడు ఎకరాల భూమి, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు, గిట్టుబాటు ధర కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించేందుకు కంకణం కట్టుకుందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని.. ధరణి పేరుతో బడుగు బలహీన వర్గాల నిరుపేద ప్రజల భూములు రాష్ట్ర ప్రభుత్వం లాక్కుంటుందని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి ఫోర్టల్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయూబ్ పాషా, సాయిలు, గెలవయ్య, జగన్, విజయుడు, నర్సిరెడ్డి, దార రాజు, రవి, వహీదొద్దీన్, సమ్మీ, మనోహర్ రెడ్డి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు రోగనిరోధక టీకాలు

తాడూరు: పశువులు, గేదెలకు మండల వ్యాప్తంగా ఒక్కొక్క గ్రా మంలో ఒకరోజూ రోగ నిరాధక టీకాలు వేయనున్నట్లు పశు వైద్యా మండలాధికారి డాక్టర్ రా జేష్ తెలిపారు.అందులో భాగంగా శనివా రం పాపగల్‌లో పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు సూచనలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు సూచనలు చేశారు. ఆయా గ్రామాల రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కందనూలు: యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బిజినపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వేముల కురుమూర్తి (23) జిల్లా కేంద్రంలో హౌసింగ్‌బోర్డ్ కాలనీలో వీడియో మిక్సింగ్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. శనివారం ఎవరు లేని సమయంలో షాపులోని ఫ్యానుకు ఉరి వేసుకొని కురుమూర్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన చావుకు ఎవరు కారణం కాదని అమ్మ నాన్న క్షమించండని అంటూ యువకుడు రాసిన సూసైడ్ నోట్ పోలీసులు ఎస్సై విజయ్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారు. కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి: ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ పీఆర్టీయూ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన నూతన డైరీ ఆవిష్కరణకు ముఖ్యఅతిథి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి మనఊరు -మనబడి మనబడి కార్యక్రమాన్ని తీసుకున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి పాటుపడుతున్నారన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాల బలోతానికి కృషిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించిన ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీలు పదోన్నతులు ప్రక్రియ ప్రారం భించిందన్నారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషిచేయాల న్నారు. పీఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల సమస్య పరిష్కారంలో ముందుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూర్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు బల్మూరి రాంచంద్రరావు, ప్రధాన కార్యదర్శి తుమ్మల సురేందర్‌రెడ్డి, పత్రికా సంపాదక వర్గసభ్యుడు దొడ్లసత్యనారాయణరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, ఎం మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం శ్రీనివాసులు, జిల్లా అభ్యర్థులు అరుణ్, అహ్మద్, మణిదీప, హర్యానాయక్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబురావు, సుదర్శన్, చంద్రశేఖర్, సాజిద్, పూర్ణ స్వామి, తులసిరాం, చంద్రశేఖర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ -కందనూలు



జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయ ఖాళీలతో పాటు ఎనిమిది సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉపాధ్యాయ ఖాళీల జాబితాలో ఎలాంటి పొరపాటు లేకుండా మండల విద్యాధికారులతో శనివారం డీఈవో కార్యాలయంలో పున:పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ.. జిల్లాలో ప్రకటించిన ఉపా ధ్యాయుల ఖాళీల జాబితాలో ఏలాంటి పొరపాట్లు తావివ్వకుండా ఖాళీల జాబితాను పరిశీలించాలని ఎంఈవోలను డీఈవో ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం స్థానిక సంస్థల పాఠశాలల్లో అన్ని క్యాడర్లో వారీగా 444 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని, ఎనిమిది సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉపాధ్యాయ 684 ఖాళీలు ఏర్పడనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల పరిధిలో 55 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని, 8 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన ఉపాధ్యాయ ఖాళీలు 30 ఏర్పడ్డాయన్నారు. ఖాళీల జాబితాలో మండలాల వారీగా మండల విద్యాధికారులు పరిశీలించి జాబితాను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, శంకర్ నాయక్, చంద్ నాయక్, వెంకటేశ్వర్ల శెట్టి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ రవియాదవ్ తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -అచ్చంపేట

మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల బాణాలలలో (టీఎస్ టీబ్ల్యూటీయూ) తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డి.తిరుపతయ్య శనివారం ఆవిష్క రణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామ్‌లాల్, ఉపాధ్యాయ సిబ్బంది బౌరమ్మ, నరేశ్‌నాయక్, శంకర్, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ యాత్రను విజయవంతం చేద్దాం

కందనూలు: బీఎస్పీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం అసెంబ్లీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ, జిల్లా ఇన్‌చార్జి అంతటి నాగన్న, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి కుమార్, కార్యదర్శి బోనాసి రాంచంద్రం హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి28నుంచి, మార్చి 4 వరకు నియోజకవర్గంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ పర్యటిస్తారని తెలిపారు. బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం శ్రమించి బహుజన రాజ్యాధి కార యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు పరుశరామ్, ప్రధాన కా ర్యదర్శి కొట్ర బాలు, కో-శాధికారి ఆనంద్, మడుపు నాగేష్, సురేందర్, లక్ష్మణ్, రాంచందర్, బీఎస్పీ మండలాల నాయకులు రాజ్, శివకృష్ణ, బాలనాగులు, మహేష్, మొగులాల్, వెంకటేష్, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు ఘన స్వాగతం



వెల్దండ: ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు బిజెపి నాయకులు , ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఓ ప్రైవేట్ కార్యక్రమం నిమిత్తం డిండి వెళ్తున్న ఈటెల రాజేందర్ ను మండలంతోపాటు పెద్దాపూర్‌లో నాయకులు స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డి, అంజన్‌కుమార్, వెంకటేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేష్, లింగం, రమేష్, శ్రీశైలం ముదిరాజ్, ఆనంద్, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఊరుకొండ: ఊర్కొండ మాజీ ఎంపీటీసీ మేకల సహదేవ్(50) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ మండలంలోని మాజీ ఎంపీటీసీ మేకల సహదేవ్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని నివాలర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనం తరం మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో మధారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు, నాయకులు అయ్యుబ్‌పాషా, మనోహర్ రెడ్డి, ఎంపీటీసీ గోపాల్ గుప్తా, అమరేష్ రెడ్డి, వెంకటయ్య రాజయ్య, నరేష్, నాయకులు పాల్గొన్నారు.

పైరవీ బదిలీలు రద్దుచేయాలి

నవతెలంగాణ- కందనూలు:

ఒకవైపు ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ ప్రక టించి వివిధ ప్రాబల్యాలు పలుకుబడి కలిగిన వారికి ప్రభుత్వం నేరుగా బది లీలు చేపట్టడం శోచనీయమని జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమి టీ ఆందోళన వెలిబుచ్చింది. ఆ మేరకు యూఎస్పీసీ రాష్ట్ర నిర్ణయం మేరకు శనివారం డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. టీఎస్ యూ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రామస్వామి అధ్యక్ష వర్గంగా జరిగిన ధర్నాలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా ఎం శ్రీధర్ శర్మ మాట్లాడుతూ.. పైరవీ బదిలీలు తక్షణమే నిలిపివేయాలని జీరో సర్వీసుతో 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు బదిలీల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో జిల్లా యూఎస్పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు జె బాల్‌రాజు, కె శంకర్, మోతీరాం, ఎల్ చందునాయక్, నెహ్రూప్రసాద్ ఎం శ్రీనివాసులు, లక్ష్మణ్, తిరుపతయ్య, శోభన్‌బాబు, వెంకటయ్య, డీటీ నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామ పరిధిలోని తెట్టే బావి కాలనీ వద్ద హన్మంతు మల్లమ్మ అనే మహిళ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలు సుకున్న కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు రవీందర్ రావ్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం 25 కేజీల రైస్ , 9 రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలోని నాయకులు నాగరాజు గౌడ్, కొండలరావు, కదారి రవీందర్ స్వామి, బూత్కూర్ మల్లేష్, కొప్పు వెంకటయ్య, అర్జున్, మల్లేష్, నరసింహ, వీరేందర్ యాదవ్, రామస్వామి, సహదేవ్, యాదయ్య, ఎల్లయ్య , బాధిత కుటుంబ సభ్యులు కృష్ణయ్య, రామచంద్రి, రాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
ఆదివారం 29 జనవరి 2023

ఫిబ్రవరి 11న లోక్ అదాలత్

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా కోర్టులో తేదీ 11 ఫిబ్రవరి శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ) నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి అబ్దుల్ రఫీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి కక్షిదారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. రాజీ మార్గమే రాజమార్గం ద్వారా తమపై ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

ఓటర్ కార్డుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి

• తాసిల్దార్ బి సురేష్

నవ తెలంగాణ -కృష్ణ



మండలంలో మిగిలి ఉన్న ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం వెంటనే వంద శాతం పూర్తిచేయాలని బిఎల్వోలకు కృష్ణ మండల తాసిల్దార్ బి సురేష్ ఆదేశించారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు, వీఆర్‌ఏలకు సమావేశం నిర్వహించి మాట్లాడారు.. కలెక్టర్ ఆదేశాలమేరకు ప్రతి గ్రామంలో మిగిలి ఉన్న ఓటర్ కార్డులకు ఆధార్ అనుసంధానం వెంటనే పూర్తి చేసేవిధంగా బీఎల్వోలు, వీఆర్‌ఏలు సంయుక్తంగా వందశాతం పూర్తిచేసే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, మదన్మోహన్‌రెడ్డి, అన్ని గ్రామాల బీఎల్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

• కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ -ధరూర్



జిల్లా అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణకు రంజన్‌ర తన్ కుమార్ ఎనలేని కృషి చేశా రని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం క్యాంపు కా ర్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎస్పీ రంజన్ ర తన్ కుమార్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడ పనిచేసిన ప్రజలలో మంచి గుర్తింపు రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

డైరీ ఆవిష్కరణ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో శనివారం ఎంపీడీవోల 2003 డైరీని పేట జెడ్పీ చైర్‌పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులుగౌడ్‌ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి, ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, వివిధ మండలాల ఎంపీడీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల నిరసన..

నవతెలంగాణ -ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలో గట్టు, మల్లకల్ మండల కేంద్రాల్లోని భారత్‌మాల ముంపు భూ నిర్వాసితుల సరిపడ్డ పరిహారం ఇవ్వకపోవడంతో గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోపల ముంపు రైతులు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను కలిసే వరకు వెళ్లమని రైతులు అక్కడే బీస్మించుకొని కూర్చొని నిరసన తెలిపారు.

ప్రత్యేక ప్రార్థనలు

నవ తెలంగాణ- ఉండవెల్లి

కర్నూలు జిల్లాలోని బళ్లారి చౌరస్తా రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా హెూసన్నా మందిరంలో కూడికలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దైవ సేవకులు ఎలీషా శనివాంం ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా వసతులు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు. ఆది, సోమవారాల్లో రెండ్రోజుల ప్రత్యేక వార్షికోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. వాక్య పరిచారకులు పాస్టర్ రమేష్, పాస్టర్ ఫ్రైడే పాల్ ప్రత్యేక వాక్యం చెపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెూసన్న మందిరం సంఘ సభ్యులు పాల్గొన్నారు. రాత్రి వేళలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వారు తెలిపారు.

బీఎస్పీ జిల్లా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా మహేష్ యాదవ్



నవ తెలంగాణ -కందనూలు

బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆఫీస్‌లో బీఎస్పీ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ మంతటి గ్రామానికి చెందిన చికొంద్ర మహేష్ యాదవ్‌ను నాగర్ కర్నూల్ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. రానున్న ఎన్నికల్లో బహుజన రాజ్యం సాధించేందుకు మహేష్ యాదవ్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న, జిల్లా కార్యదర్శి బోనాసి రామచంద్రం, అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీరాజ్, కో-శాధికారి ఆనంద్‌లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మరికల్‌లో..

నవతెలంగాణ- మరికల్

భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ప్రగతిశీల భవన కార్యాలయం ఆవరణలో శనివారం వాల్‌పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి.పి రామాంజనేయులు మాట్లాడుతూ.. భవన, నిర్మాణ కార్మికుడు ప్రమాదానికి గురైనా, మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 6 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలన్నారు. శాశ్వత అంగవైకల్యానికి రూ. 10 లక్షల ఇవ్వాలన్నారు. పెళ్లి కానుక, ప్రసూతి కానుక క్లైమ్లకు రూ. 30 వేల నుండి లక్షాకు పెంచాలన్నారు. ఫిబ్రవరి 1న కలెక్టరేట్ ఎదుట ధర్నాకు గ్రామాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు చిన్న బాలు, రైతు సంఘం నాయకులు నాగేశ్వర్, మేస్త్రీ చింతకుంట ఆంజనేయులు, గోపి పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాలో భవన, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ చేయాలని భవన నిర్మాణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఇండ్లులేని వారికి ఇండ్లు కేటాయించాలని కోరారు. కార్మికుడి సహజ మరణానికి రూ. లక్ష 30 వేల నుంచి రూ. 5 లక్షలకు పెంచాలని కోరారు.

30న ధర్నాను విజయవంతం చేయాలి

• జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్

కందనూలు: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద జనవరి 30న వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పింఛన్లపై విధించిన షరతులను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ శనివారం కోరారు. 30న నిర్వహించబోయే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని వికలాంగులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రైతులు

• వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ -ధరూరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డక రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకా రోత్సవానికి మంత్రి ఎక్సైజ్ క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వీఎం అబ్రహంలతో కలిసి మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, డైరెక్టర్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డుకు బలహీన వర్గాల నుంచి చైర్మన్‌గా ఎంపిక కావడంపై శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణలోని రైతాంగం పెట్టుబడికోసం ప్రతి పంటకు ఎకరాకు రూ. 5వేలు ఇస్తున్నారని తెలిపారు. రైతు భీమా అందజేస్తూ రైతు కుటుంబాలను ఆదుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతు బంధుపథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2022 నాటికి 64 లక్షల మంది రైతులకు రైతుబంధు సకాలంలో అందుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం నిరంతరం రైతుల అభివృద్ధికోసం పనిచేస్తుందన్నారు. ఎక్సైజ్, మరియు పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకు సముచితస్థానం కల్పించిందని, తెలంగాణాలో ఏ ప్రాంతానికి లేని ఆవశ్యకత నడిగడ్డకు ఉందన్నారు. నడిగడ్డ ప్రాంతంలో పంటలు కళకళలాడుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రైతుసంక్షేమ పథకాలతో రైతులు నిలదొక్కుకున్నారని మంత్రి తెలిపారు. జెడ్పీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ.. రైతులకు సేవ చేసే అవకాశం శ్రీధర్‌గౌడ్‌కు రావడం ఎంతో అదృష్టమన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో కళకళలాడుతున్నదని ముఖ్యమంత్రి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్‌యార్డ్ అభివృద్ధికి శ్రీధర్‌గౌడ్ కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మార్కెట్ యార్డులకు 365రోజులు పంట ఉత్పత్తులు వస్తున్నాయని ఆయన తెలిపారు. అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని రైతు సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయన్నారు. మార్కెట్టింగ్ శాఖ అధికారి పుష్ప, మార్కెట్ చైర్మెన్, డైరెక్టర్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్, గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వైస్ చైర్మన్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజిని

నవ తెలంగాణ- వనపర్తి



చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి రజిని అన్నారు. శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి మండలం చిట్యాల మహాత్మా జ్యోతి బాయి పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యతోపాటు విద్యార్థులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆమె వివరించారు. లక్ష్యసాధనకు ప్రణాళిక బద్ధంగా విద్యాభాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయ సేవలు కక్షిదారులకు సమన్వయంతో కేసుల రాజీద్ ద్వారా పరిష్కారం చట్టాలపై అవగాహన తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని విద్యార్థులకు వివరించారు. అనంతరం రూరల్ ఎస్సై రామరాజు మాట్లాడుతూ .. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ పట్టుదల కార్యదీక్ష దేశభక్తి విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి అలవాడాలని చెప్పారు. అనంతరం ఇక్కడ ఉన్న విద్యార్థుల వసతి గృహాన్ని న్యాయమూర్తి రాజుని సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బోరు ప్రారంభం

కొల్లాపూర్ :శనివారం కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని చుక్కయిపల్లి 2వ వార్డులో నూతనంగా నిర్మించిన శివాలయం ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కొత్తగా వేయించిన మంచి నీటి బోరును మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖరచారి ప్రారంభించారు. శివ స్వాములకు కాలనీవాసులకు బోరు తాళం అందజేశారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో చుక్కయి పల్లిలో సైడు కాల్వపనులు సీసీ రోడ్ల నిర్మాణ పనులు మంజూరైయ్యాయి. ఎమ్మెల్యేతో మాట్లాడి తొందరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ట్యాంక్ బండ్‌ను ప్రజలకు తొందరలో అందుబాటులోకి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బడా అనిత రమేష్ యాదవ్, బరిగెల రాముడు యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు రుక్మద్దిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిజ్జ దశరథం పాల్గొన్నారు.

బదిలీల్లో జీరో సర్వీసును అమలు చేయాలి

నవ తెలంగాణ -గట్టు



గట్టులో..

బదిలీల్లో జీరో సర్వీసును అమలు చేయాలిఎస్‌టీయూటీఎస్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ యూనుస్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆలూరు, మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రేడ్ టు పండితులకు, పీఈటీలకు, ఎస్‌జీటీలకు పదోన్నతుల అవకాశం లేకపోవడం బాధాకరమని బలపరిచిన ఉమ్మడి ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి బీ భుజంగరావు ఆవేదన చెందారు. 317 జీవోకు బలైన ఉపాధ్యాయులకు కనీస న్యాయం చేయడానికి బదిలీల్లో జీరో సర్వీసును ప్రభుత్వం మొండికేయడం సరికాదన్నారు. ఒక్కసారి మేధావులంతా ఆలోచించి సరైన దిశలో సరైన అభ్యర్థి గా తనను గుర్తించాలని తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలోని , పులిపాటి లక్ష్మణ్, జిల్లా, మండల నాయకులు శంకర్ నాయక్ , కృష్ణయ్య, రఘు, కిషోర్ చంద్ర, సురేందర్రావు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ధరూరు: ఉపాధ్యాయులకు జీరో సర్వీసు బదిలీలకు అనుమతి ఇవ్వాలని బదిలీల్లో కనీస సర్వీసు నిబంధనను తొలగించాలని, నాయకులు తిప్పన్న, గోపాల్, యాకూబ్, కోరారు. శనివారం యూఎస్‌పీసీఆధ్వర్యంలో సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లేదని, ఏ విధమైన అక్రమాలకు తావులేకుండా బదిలీలు పారదర్శకంగా నిర్వహించా లన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, సురేష్, బీచుపల్లి, దర్గన్న పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పెంచాలి



• ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి కిరణ్

నవ తెలంగాణ -ఊట్కూర్

భవన నిర్మాణ కార్మికులకు చెందిన సంక్షేమ పథకాలు పెంచాలని ఐఫ్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని పెద్దపొర్లలో తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణకార్మిక సంఘం ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్, కిరణ్, జిల్లా నాయకులు కనకరా యుడు, వడ్ల కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అందిస్తున్నటువంటి పథకాలు తక్కువగా ఉన్నాయని చాలా సంవ త్సరాలుగా కార్మికులపోరాట ఫలితంగా ఏర్పడ్డ సంక్షేమబోర్డు అందులో పేరు నమోదు చేసుకున్న కార్మికులకు ఇన్సూరెన్స్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా పెంచాలని, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సహజ మరణానికి రూ. 5లక్షలు ఇవ్వాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు చెల్లించాలని, శాశ్వత అంగవైకల్యానికి రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నబాలు, కోళ్లకృష్ణయ్య, కావాలి బాలప్ప లక్ష్మణ్, తిరుమలేష్, జైపాల్, తిప్పయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగులో సమస్యలు లేకుండా నిర్వహించాలి

• కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం కంటి వెలుగు కార్యక్రమంపై కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారం భించి పదిరోజులవుతున్నాయన్నారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మెడికల్ అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. కంటి పరీక్షకు వచ్చిన ప్రతిఒక్కరి వివరాలను ముందుగా రిజిస్టర్ చేయాలన్నారు. పరీక్షా అనంతరం వారికి కావాల్సిన కంటి అద్దాలను అక్కడే అందించాలని తెలిపారు. వైద్య శిబిరానికి కంటి పరీక్షల నిమిత్తం అధిక సంఖ్యలో తరలిరావడానికి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమయ్యే విధంగా ఏర్పా ట్లు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మెడికల్ ఆఫీసర్లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

9,10 ఉన్నత తరగతుల బోధనను ఆపివేస్తాం

• పండిత జేఏసీ



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

రాష్ట్ర పండిత ఐక్యవేదిక పిలుపుమేరకు ఫిబ్రవరి 1 నుంచి భాష ఉపాధ్యాయులు తెలుగు, హిందీ, ఉర్దూ, కన్నడ తదితర భాషా పండితులు జాబ్ చాట్ అనుసరించి 9,10 తరగతులను బోధించలేమని 6, 7, 8 తరగతులను మాత్రమే బోధిస్తామని పేట కలెక్టరేట్ ఏవో, డీఈవోకు వివిధ డిమాండ్లతో పండిత జేఏసీ నాయకులు వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని శనివారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పండిత జేఏసీ నాయకులు ఆర్ రాములు, యశ్వంత్, కుమార్ విభీషణ్, వీరేందర్ గౌడ్, రామకృష్ణ, శ్రీకాంత్, సుదర్శన్, హనుమంతు, సూర్యచంద్ర, కరుణాకర్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ -ధరూరు

కేటీదొడ్డి మండల కేంద్రంలోని శ్రీనివాస ఆన్లైన్ సెంటర్‌ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ నిర్వాహకుడు శ్రీనాథ్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, అవనిశ్రీ, రంగస్వామి, కేటీదొడ్డి మండల నాయకులు అంజి, భీమన్న గౌడ్, ఉపేంద్ర, ఎల్లేష్, మల్లేష్, డి. వెంకటేష్, దేవేంద్ర, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,ప్రేమ్ రాజ్, తిమ్మప్ప,చిన్నరాముడు గట్టు మండల అధ్యక్షుడు బలరాం, దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -మాగనూర్

మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ఆవరణలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి 60 వ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కడుమూరు ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 30న మండలంలో లక్ష్మీనరసింహస్వామికి ఉదయం 8:00 గంటలకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వామివారి ప్రాంగణంలో మండల నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన స్టేజి దగ్గర జాన హృదయ నేత జన్మదిన వేడుకల్లో కేక్ కటింగ్, సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు పాలు, పండ్లు, బ్రెడ్లు, పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు చిట్టెం కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదించిన గొంగళ్ల రంజిత్‌కుమార్

తెలంగాణ -ధరరు

ధరూర్ మండల కేంద్రంలో కే.మల్లన్న ద్వితీయ పుత్రుడు కే శ్రీనివాసులు వివాహానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు విష్ణు, ప్రేమ్ రాజ్, తిమ్మప్ప, రంగ స్వామి, గోపాల్, చిన్న రాముడు, నెట్టెంపాడు గోవిందు, పరుశరాముడు, జగదీష్, సుదర్శన్, దొడ్డన్న, తిమ్మప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

